**CONSUMER VOICE**

**Media Coverage  Tirupati -Andhra Pradesh**

Vartha

## సిగరెట్ వాడకం...రోగాలకు మూలం

- ప్రధానంగా యువత మేల్కోవాలి
- డాక్టర్ సూర్యసేన్ సూచన



తిరుపతి (ఎస్వీయూనివర్శిటీ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : సిగరెట్ వాడకం రోగాలకు మూలమని ప్రముఖ క్యాన్సర్ డాక్టర్ సూర్యసేన్ సూచించారు. స్థానిక యూత్ హాస్టల్‌లో శుక్రవారం కన్స్యూమర్ వాయిస్, కన్స్యూమర్ గైడెన్స్ సొసైటీ విజయవాడ, తిరుపతి కన్స్యూమర్ అండ్ అవేర్‌నెస్ సొసైటీ ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల వినియోగ నియంత్రణకు చర్యలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులనుద్దేశించి డాక్టర్ సూర్యసేన్ మాట్లాడుతూ నేడు పొగాకు ఉత్పత్తుల్లో ప్రధానమైన సిగరెట్ల వినియోగంలో యువత ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. ఈ ధూమపాన వినియోగం వలన 70 శాతం మంది రోగులు క్యాన్సర్ భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ అలవాటు వలన ఊపిరితిత్తుల వ్యాధులు, నోటిక్యాన్సర్, జీర్ణవ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు. ఈ అలవాటును సిగరెట్లు వాడే ప్రతి ఒక్కరు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా యువతలో చైతన్యం రావాలన్నారు. అనంతరం జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పి. రాజారెడ్డి, ఎంసీపీసీ పాలసముద్ర మండలం కన్వీనర్ పి. చిట్టిబాబులు పొగాకు తాగడం వలన కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం కార్యదర్శి శ్రీనివాస్, విశ్వనాథ్, సుబ్బరాయుడు, శేషాద్రి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు చంద్రశేఖర్, మునిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Sakshi

## ధూమపానంతో క్యాన్సర్ ప్రమాదం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సూర్యసేన్

**తిరుపతి అర్బన్ :** ధూమపానం వల్ల క్యాన్సర్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సూర్యసేన్ హెచ్చరించారు. 'పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు చర్యలు' అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. విజయవాడకు చెందిన కన్స్యూమర్ వాయిస్, కన్స్యూమర్ గైడెన్స్ సొసైటీల సంయుక్త సహకారంతో జిల్లా వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు జరిగింది. స్థానిక యూత్ హాస్టల్లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సూర్యసేన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని నియంత్రించేందుకు అన్ని వర్గాలు సహకరించాలని పిలుపునిచ్చారు. తన వద్దకు వచ్చే 70శాతం రోగుల్లో క్యాన్సర్ బాధితులు ఉండడం బాధాకరమన్నారు. ఈ వ్యాధివల్ల ఊపిరితిత్తుల జబ్బులు, నోటిక్యాన్సర్, జీర్ణవ్యవస్థ దెబ్బతినడం వంటి అనేక దుర్గతులతో అవస్థలు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ, పొగాకు ఉత్పత్తులు, ధూమపానాన్ని బహిరంగ ప్రదేశాల్లో అరికట్టేందుకు ఉద్దేశించిన చట్టాలను పటిష్టంగా అమలు చేసినప్పుడే ఆరోగ్య ప్రపంచం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆహార భద్రత అసిస్టెంట్ కంట్రోలర్ ప్రభాకర్‌రావు, వినియోగదారుల సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విశ్వనాథం, శేషాద్రి, చంద్రశేఖర్, రూరల్ యాక్షన్ సంస్థ కార్యదర్శి పావులూరి చిట్టిబాబు, నాగమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Andhra Bhoomi

CONSUMER
VOICE

## 'పొగాకు వాడకంతో 70శాతం మందికి క్యాన్సర్'

తిరుపతి, ఫిబ్రవరి 8: పొగా వాడకంతో 70శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, ఇందులో యువతే ఎక్కువగా ఉన్నారని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సూర్య వెల్లడించారు. తిరుపతి కన్స్యూమర్ అవేర్‌నెస్ సొసైటీ, విజయవాడ కన్స్యూమర్ గైడెన్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక యూత్ హాస్టల్లో 'పొగాకు ఉత్పత్తుల వినియోగ నియంత్రణకు చర్యలు' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, నోటి క్యాన్సర్, జీర్ణ వ్యవస్థ దెబ్బతినడం వంటి అనేక రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పి.రాజారెడ్డి, ఆహార భద్రత అసిస్టెంట్ కంట్రోలర్ ప్రభాకరరావు, జిల్లా వినియోగదారుల సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, విశ్వనాథ్, సుబ్బారాయుడు, శేషాద్రి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

The Hans India **(Print & Online)**

## Awareness meeting on tobacco products today

HANS NEWS SERVICE

**Tirupati:** An awareness meeting on tobacco products including the ill-effects of consuming these products, the laws related to the sale of these products and restrictions on the sale of tobacco products to children will be held here on Friday. New Delhi-based NGO 'Consumer Voice' in association with Vijayawada based 'Consumer Guidance Society' and city based District Consumer Council (DCC) organising the one-day awareness programme which will be held in youth hostel, MR Palle at 10 am on Friday.



DCC president P Raja Reddy said doctors, health consultants, social activists, representative of NGOs will speak on various aspects of tobacco products including central acts to regulate/control tobacco menace, prevention of the sale of the products like gutka, khaini etc., key finding of the sale of tobacco in Andhra Pradesh and other topics including the health hazards and diseases due to consumption of tobacco products.

The meet also to discuss and chalk out a programme to contain the menace of tobacco products more so to educate the youth against falling prey to the products.

**The Hindu (Print & Online)**

CONSUMER VOICE



THE HINDU
MONDAY, FEBRUARY 18, 2019

# Govt. urged to rein in tobacco products' sellers

Ensure children are kept out of harm's way: consumer group

P. SUJATHA VARMA
VIJAYAWADA

Pointing out that advertisements meant to promote tobacco products is pushing young children into cigarette addiction, the Consumers' Guidance Society has pleaded that it is time the State government put in place a mechanism under which the municipal or local authority should give permission to retail shops selling tobacco products with a condition that they will not sell any non-tobacco products such as toffees, candy, chips, biscuits or soft drinks, to ensure that kids visiting shops do not get influenced by tobacco products.

The society said tobacco companies were spending big money to promote their products that were very popular with young people. Research shows that advertisements do reach, and strongly influence not just teens but also even smaller children, they said.

Clauses under the Cigarette and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) Act (COPTA), 2003, prohibits advertising and promotion of tobacco and its sale within a radius of 100 yards of educational institutions among other things.

**Norms flouted**

"However, most of these norms are flouted by tobacco companies and the retailers as well," it claimed. To save children from the tactics of the tobacco industry trying to target younger generation, Union Ministry of Housing and Urban Affairs, in September last year, issued an advisory to all the States for licensing of tobacco vendors.

The society, in a plea to Municipal Administration Minister P. Narayana, urged him to put a credible mechanism in place to ensure strict adherence to such norms. Deputy Secretary to the Government Kavala Veeranjaneyulu, forwarded the plea to the Director of the Municipal Administration asking him to examine and take necessary action at the earliest.

"This was in June last year and we have not heard anything so far," said Ch. Diwakar Babu, secretary of Consumers Guidance Society.

**Pictorial warning**

The Society, in collaboration with Delhi-based VOICE (Voluntary Organisation in Interest of Consumer Education), also conducted a survey in Vijayawada, Viaskhapatnam and Tirupati with significant result. It said that 68.9% of cigarette smokers and 82.8% of bidi smokers thought of quitting smoking because of the warning label. In gross violation of COPTA, 82 % of the points of sale did not have the mandatory warning display board. Nearly 89% of tobacco vendors sell candy, chips and other products that attract children and open display of cigarette packets which is tantamount to advertising the product, a prohibited act. "Vendor licensing will not only regulate but also effectively bring down the number of outlets selling these harmful products," said Mr. Diwakar.

**The Hans India-** Awareness meeting on tobacco products today

https://www.thehansindia.com/posts/index/Andhra-Pradesh/2019-02-08/Awareness-meeting-on-tobacco-products-today/490407